



శతకాలు


భక్తి,జ్ఞాన,నీతి

సుభాషిత రత్నాకరం








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050015278


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సుభాషితరత్నాకరము

ప్రథమభాగము

శ్రీ పింజల సుబ్రహ్మణ్య కవిగారిచే
రచింపఁబడినది.

బెజవాడ, ఆంధ్రవాణీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె.

1935

సుభాషితరత్నాకరము.

ప్రథమభాగము.

సుభాషితము.

ఆ॥ వె॥ బాలుఁడేని యొక సు◆భాషితంబు వచింప
నెల్లజనులు నది గ్ర◆హింపఁదగును
సూర్యకిరణములకుఁ ◆ జొరరాని చోటున
నింతదివ్వె వెలుఁగు ◆ నీయకున్నె?

ఆ॥ వె॥ విమలమైన వాక్కు ◆ వినువారు లేకున్నఁ
జెప్పువార లేమి ◆ జేయఁగలరు?
అవని నెల్లరును ది◆గంబరులైన చో
ఫలముగలదె చాకి◆వానివలన?

ఆ॥ వె॥ అవసరంబునందు ◆ నాడినఁ గొఱగాని
పలుకుఁగూడ నది సు◆భాషిత మగు
అమితబాధఁ గూర్చు ◆ నాఁకలిఁ గొన్నప్డు
గంజియేని ప్రీతి◆కరముగాదె?

సుపుత్త్రుఁడు

ఆ॥ వె॥ గుణగణాఢ్యుఁడైన ◆ తనయుఁ డొక్కఁడు చాలు
నేమి ఫలము నీచు ◆ లెంద ఱున్న?
చందురుం డొకండె ◆ జగమెల్ల వెలిగించుఁ
జుక్క లెన్ని యున్న ◆ శోభ కలదె?

ఆ॥ వె॥ పరమధార్మికుండో ♦ పండితవర్యుండో
కాని పుత్రువలనఁ ♦ గలదె ఫలము?
పాడిదైన లేక ♦ చూడిదియైనను
గాని ధేనువునకుఁ ♦ గలదె విలువ?

తే॥ గీ॥ ఖలులు పదిమంది బిడ్డలు ♦ గలుగుకంటె
నొక్కఁడైనను జాలఁడే ♦ యుత్తముండు
పంది తా వంద పిల్లలఁ♦బడయుఁగాక
యేన్గునకుఁ బుట్టు నొకపిల్ల ♦ కీడు గావు.

తే॥ గీ॥ ఎన్నివిధముల సంపద ♦ లున్న నేమి?
సుతులు లేని గృహంబది ♦ శూన్య మగును
పలురకంబుల పక్షులు ♦ వెలయుఁగాక
హంస లేకున్నఁ జెఱువున ♦ కంద మున్నె?

తే॥ గీ॥ ఎంచఁగా నొక్కనికిఁ బుత్రు ♦ లెంద ఱున్న
నెవ్వఁడో యొక్కఁడే కీర్తి ♦ నెనయఁ గలఁడు
శంఖములు పుట్టె నెన్నియో ♦ సాగరమునఁ
బాంచజన్యంబె హరిమెప్పుఁ ♦ బడయఁగలిగె.

కుపుత్రుఁడు

తే॥ గీ॥ దుష్టుఁ డొక్కండు కులమునం♦దున జనింప
నాకులం బెల్ల నాశన ♦ మందు నిజము
అరయఁగా నొక్కతొఱ్ఱలో ♦ నగ్ని యున్నఁ
గాల్పకుండునె గొప్పవృ♦క్షంబు నెల్ల?

తే॥ గీ॥ ఎంచఁగా నీచు లగు పుత్రు ♦ లెంద ఉన్నఁ
దల్లిదండ్రులభారంబు ♦ తఱుగఁబోదు
గాడిదల కెన్నిపిల్లలు ♦ కలిగి యున్నఁ
జాకిమూటలు మోయవే ♦ చచ్చునఱకు?

శిక్ష

తే॥ గీ॥ గురువరేణ్యులచే శిక్షఁ ♦ గొన్నయట్టి
ప్రజలకే గొప్పతనము సం♦ప్రాప్త మగును
సానదీఱిన రత్నాలె ♦ జగతిలోన
రాజుల కిరీటములయందుఁ ♦ దేజరిల్లు.

పండితుఁడు

తే॥ గీ॥ పండితుల పరిశ్రమ మది ♦ పండితులకె
తెలియు మూఢుల కేమియుఁ ♦ దెలియఁబోదు
చేరి శ్రీరంగనీతులఁ ♦ జెప్పఁగాక
బిడ్డ నొప్పి లెఱుంగునే ♦ గొడ్డురాలు.

ఆ॥ వె॥ ఇతరు లెంతమంది♦యేని యుందురుగాక
భూషణంబు సభకు ♦ బుధుఁ డొకండె
ఎన్నిగ్రహములేని ♦ యెసఁగుచుందునుగాక
రవి యొకండె గగన♦రత్న మగును.

తే॥ గీ॥ పండితునిచేత సభ కీర్తి♦వడయుఁగాక
యెంద అజ్ఞాను లుండిన ♦ నేమి ఫలము?
హంసచేఁ గొలను బ్రకాశ ♦ మందుఁగాక
కూడునే శోభ యొకవేయి ♦ కొంగ లున్న?

తే॥ గీ॥ వసుధపై నెంత గొప్పవి ♦ ద్వాంసుఁడేని
మూర్ఖమతులందుఁ బూజ్యతఁ ♦ బొందలేఁడు
హంస తా నెంత తెలివిచే ♦ నలరుచున్నఁ
గాకిమూఁకలలో మెప్పుఁ ♦ గాంచఁగలదె?

తే॥ గీ॥ ఎంత పాండిత్యముండిన ♦ నిల స్వదేశ
వాసు లగు వారలకు గౌర ♦ వంబు సున్న
అరయఁగా మంచిగుణముతోఁ ♦ బరగఁ గాక
పెరటిచె ట్టౌషధం బౌచుఁ ♦ బ్రీతి నిడునె?

ఆ॥ వె॥ పండితోత్తముండు ♦ పరిశీలనజ్ఞాను
లందె గౌరవంబు ♦ నందఁగలఁడు
గొప్పజాతిదైన ♦ గుఱ్ఱంబు రణరంగ
మందె మిగుల కీర్తి ♦ నొందుఁ గాదె?

మూర్ఖుఁడు

తే॥ గీ॥ పండితుం డొక్కఁడేని లే ♦ కుండుచోట
నల్పమతులేని గౌరవ ♦ మందఁగలరు
అరయఁగా సూర్యుఁ డుదయింప ♦ నంతవఱకు
దీపమేని ప్రశస్తమై ♦ తేజరిల్లు.

ఆ॥ వె॥ అనుభవింపరాని ♦ యట్టి వస్తువులేని
ముదముతోడఁ గూర్చు ♦ మూర్ఖజనుఁడు
ఎలుక కొంచెమైన ♦ ఫలము లే కున్నను
బసిడిసొమ్ము లెల్లఁ ♦ బట్టి తెచ్చు.

తే॥ గీ॥ అక్షరజ్ఞానమే లేని • యట్టివాఁడు
ఎంతకాలంబు బ్రదికిన • నేమి ఫలము?
పగతురను గాంచి భయపడు • పంద కెంత
బలము గలిగిన నదియు ని • ష్ఫలము గాదె?

తే॥ గీ॥ పశువులను బోలు మూఢుల • బలమువలన
మాన్యుల గుణంబు లన్నియు • మాటువడును
గాఢముగఁ బర్వినట్టి మే • ఘంబువలనఁ
దప్పక రవిప్రకాశంబు • కప్పఁబడదె?

తే॥ గీ॥ ఇల మహాపండితుఁడు మర • ణించినంత
నెల్ల పామరులును విజృం • భింపఁగలరు
ఎంచఁగా సూర్యుఁ డొకఁ డ స్త • మించినంతఁ
గూయదే మోదమున గుడ్ల • గూఁబగూడ?

తే॥ గీ॥ మూఢుఁ డగువాని ఘనకార్య • మునను నిలుప
సర్వమును క్షణమందె నా • శనముసేయు
రమ్య మైనట్టి రత్నహా • రమును గోఁతి
చేతికిడ ముక్కముక్కలు • సేయకున్నె?

తే॥ గీ॥ చేరి పండితులెల్ల భా • షించుచోట
ముదమునం బామరులుఁగూడ • వదరుచుంద్రు
అంచలు కలస్వనంబుఁ గా • వించుచుండ
నచటనే కప్ప బెకబెక • లాడుచుండు.

ఆ॥ వె॥ మూర్ఖులెల్లఁ జేరి ♦ మెఱుఁగుచుండెడిచోటఁ
బాసి చనుట మేలు ♦ పండితునకు
కాకులెల్లఁ గర్ణ♦కర్కశంబుగఁ గూయు
స్థలమునందుఁ బికము ♦ నిలువఁ దగునె?

ఆ॥ వె॥ అమితమూర్ఖుఁడైన♦యట్టి మానవునకు
సత్కథాసుధాప్ర♦సంగ మేల?
మిగుల నీచజంతు♦వగు గార్దభమునకు
నింపు నిడునె చంద♦నంపుఁబూఁత?

ఆ॥ వె॥ మిగుల ద్రవ్యవంతుఁ ♦ డగుఁగాక మూర్ఖుండు
గౌరవం బొకింతెఁ ♦ గాంచలేఁడు
డ్డివాని చెంత ♦ గొప్పయాభరణంబు
లెన్ని యుండుఁగాక ♦ యేమి ఫలము?

ఆ॥ వె॥ పండితుండు గర్వ♦పడఁబోఁడు సుంతైన
పామరుండు మిగులఁ ♦ బదరుచుండు
నిండుకుండ తొణక♦నేరదు రవ్వంత
వట్టికుండ యెపుడు ♦ మిట్టిపడును.

ఆ॥ వె॥ స్వల్పదానంబుచే బుధుల్ ♦ సంతసింతురు
గాని మూర్ఖులహృదయంబు ♦ కరఁగఁబోదు
జలముఁ బోసినయంత వృ♦క్షములు వోలెఁ
పుడమిపై రాళ్లు నభివృద్ధిఁ ♦ బొందఁగలవె?

సజ్జనుఁడు

తే॥ గీ॥ సజ్జనులు దాము గష్టముల్ ♦ సైఁచుచుండి
కోరి పరులకు సుఖముఁ జే♦కూర్చుచుండ్రు
మహిని వృక్షంబు లెండలో ♦ మాడుచుండి
యితరులకుఁ జల్ల నగు నీడ ♦ నిచ్చుఁగాదె!

తే॥ గీ॥ సాధుజను లెల్లకాలంబు ♦ సరసఁజేరి
కష్టములఁ దీర్చి దీనులఁ ♦ గాఁచుచుండ్రు
కంటి కిసుమంతయును బాధ ♦ గలుగకుండ
నెల్లవేళల ఱెప్ప ర♦క్షించుఁగాదె!

తే॥ గీ॥ సాధుపుంగవు లగు వారి♦స్వాంతమందు
దుర్జనుల దూషణంబులు ♦ దూరఁబోవు
ఱాలతోఁ గొట్టిననుగూడ ♦ బాలకులకు
మధురఫలము లొసంగదే ♦ మావిచెట్టు!

తే॥ గీ॥ దూషణంబుల వినియును ♦ భూషణములఁ
బల్కుచుండుట సాధుస్వ♦భావ మగును
సంద్రమున నుప్పునీర్ద్రావి ♦ జలధరంబు
ధరణిపైఁ దీయనిజలంబుఁ ♦ గురియుఁగాదె!

తే॥ గీ॥ శత్రువులకైన మేలునే ♦ సలుపుచుంట
సాధుజనుల స్వభావ మీ♦జగతియందు
చెఱకు నమలుచుఁ బిప్పిగాఁ ♦ జేయునట్టి
జనుల కీయదె మధురర♦సంబు నెపుడు?

తే॥ గీ॥ సర్వకామితములుగూడ ♦ సాధుజనులు
అడుగకయె పూర్తిఁజేయుదు ♦ రర్థితతికి
సూర్యచంద్రులు దా మెల్ల ♦ చోటులందుఁ
గోరకయ కాంతి నెపుడుఁ జే ♦ కూర్చుచుంద్రు.

తే॥ గీ॥ ఇలనుఁ సజ్జనుఁ డొక్కండు ♦ గలిగి యున్న
నింక నమృతంబుకొఱకు వాం ♦ ఛింప నేల?
దాత యొక్కండు తనచెంతఁ ♦ దనరుచున్న
కల్పవృక్షంబు కోసమై ♦ కాంక్ష యేల?

తే॥ గీ॥ స్వల్ప మగు పూజవలననే ♦ సాధుజనులు
సంతసము నొందుచుందురు ♦ సంతతంబు
అమ్మహేశ్వరునకుఁ జిన్ని ♦ తుమ్మిపూవు
హరికిఁ దులసీదళంబుఁ బ్రి ♦ యంబుగాదె!

తే॥ గీ॥ సత్పురుషు లెట్టికార్యంబు ♦ సలుప నున్న
భావమున మాత్రమే యుండు ♦ బయటఁబడదు
కమలములయందు సూర్యుండు ♦ గాంతి నిడుట
నెవనికైనను ముందు వి ♦ న్పించు నొక్కొ!

తే॥ గీ॥ సజ్జనుల కష్టములనెల్ల ♦ సమయఁజేయ
సజ్జనులె చాలియుందు రీ ♦ జగతియందు
ఏన్గు పంకంబులోఁ జొచ్చు ♦ నెడల దాని
నేన్గులేగాక యొరు లుద్ధ ♦ రింపఁ గలరె?

తే॥ గీ॥ అరసి చూడంగ సజ్జను • లైనవారి
నెంచి సజ్జనులే గౌర•వించుచుందు
చందురుని శిరంబున ధరించు • శంకరుండు
చేరి రాహువు కబళింపఁ • గోరుచుండు.

తే॥ గీ॥ సజ్జనుల గొప్పతనము నీ•జగతియందు
సజ్జనులె చాటుచుందురు • సంతతంబు
పూలలోని సువాసన • గాలివలన
నెల్లదిక్కులయందు వ్యా•పించుఁగాదె?

తే॥ గీ॥ ఎట్టియాపద లేని ప్రా•ప్తించుఁగాక
సజ్జనుల దివ్యభావంబు • సడలఁబోదు
అగ్నిహోత్రునిచే బాధ • యమరుఁగాక
వీడునే కప్పురపుఁదావి • వీసమైన?

తే॥ గీ॥ ఆపదలయందె సజ్జను • లైనవారి
దివ్యమగు శక్తియంతయుఁ దేటపడును
అగ్నిలోఁ బడి తపియించు • నపుడె మున్ను
లేనివాసన యగురునం • గానవచ్చు.

తే॥ గీ॥ దుర్జనులతోడ స్నేహంబు • దొడరినంత
సహజసౌమ్యంబు వీడరు • సాధుజనులు
కాకితోఁ జెల్మి యెంతేని • గలిగియున్నఁ
గోకిల త్యజించునే మంజు•కూజితంబు?

తే॥ గీ॥ ఎప్పుడు దుష్టులలోఁ బ్రవే♦శించుఁగాక
సజ్జనుని సాధుభావంబు ♦ సడలఁబోదు
అనయమును యమునానదిఁ ♦ మునుఁగుఁగాక
తెల నగు హంస యిసుమంత ♦ నల్లఁబడునె?

తే॥ గీ॥ అరయుఁగా సజ్జనుల స్థిరం♦బైన మనసు
దుర్జనులచే రవంతయుఁ ♦ దొట్రువడదు
విమలమై యొప్పు రత్నదీ♦పముల కాంతి
యుడఁగునే గాలిచే నిసు♦మంతయైన?

తే॥ గీ॥ కోప మొక్కింత సుజనులఁ ♦ గూడుఁగాక
చెఱుపఁగా లేదు వారల ♦ చిత్తవృత్తి
తలఁపఁగ నపార మగు సము♦ద్రంపునీరు
ఎప్పుడే నింకునే గడ్డి♦నిప్పువలన?

తే॥ గీ॥ అరయుఁగా నొక్కమధుర వా♦క్యంబువలన
సజ్జనుల కోపమంతయు ♦ సమసిపోవు
చల్లనౌ నీటి నొక్కింతఁ ♦ జల్లినంతఁ
బాయకుండునె క్షణములోఁ ♦ బాలపొంగు?

ఆ॥ వె॥ కొండెగాండ్రు చెప్పు ♦ కుటిలవాక్యములచేఁ
జెడదు సాధుజనుల ♦ చిత్త మెపుడు
సర్పములవిషంపు ♦ సంపర్క మున్నంతఁ
గొలనినీరు చెడునె ♦ కొంచెమైన?

ఆ॥ వె॥ సజ్జనునకు నెంత ♦ సంపద గలిగిన
గర్వ మెప్పుడేని ♦ గాంచఁబోఁడు
సర్వరత్నములకు ♦ స్థానమైనను సము
ద్రమున కించుకయు మ♦దంబు గలదె ?

ఆ॥ వె॥ సాధుజనులు దమకు ♦ సంపద ల్గలిగెడు.
కొలఁది వినయమూని ♦ మెలఁగుచుంద్రు
ఇల ఫలించినట్టి ♦ వృక్షంబులన్నియు
నొప్పుమీఱ వ్రాలి ♦ యుండకున్నె ?

ఆ॥ వె॥ చెడ్డచెలిమివలనఁ ♦ జేరదు దోషంబు
సుంతయేని బుద్ధి♦మంతునందు
చందనంపుఁదరువు ♦ సర్పనివాసమై
యైన విషము దాని♦యందుఁ గలదె ?

ఆ॥ వె॥ జగతియందు సాధు♦జను లయాచితముగా
నొరుల కెపుడుఁ జేయు♦చుంద్రు మేలు
తలఁచిచూడ మేఘ♦ములు దమంతటఁ దాము
బ్రజలతాపమెల్లఁ ♦ బాపుచుండు.

ఆ॥ వె॥ శుద్ధచరితుఁ డైన♦చోఁ బరస్పరశత్రు
లిరువు రతని గార♦వించుచుంద్రు
అంగజునకు నిష్టుఁ ♦ డైనట్టి చంద్రునే
శివుఁడు శిరమునందుఁ ♦ జేర్చికొనఁడె ?

దుర్జనుఁడు

తే॥ గీ॥ సజ్జనులలోన నొక్కదు♦ర్జనుఁడు చేరి
నంతమాత్రాన సజ్జనుం ♦ డగునె వాఁడు?
తెలిసి తెలియక మణులలోఁ ♦ గలిపినంత
గాజుపెంకు రత్నం బౌచుఁ ♦ గాంతిఁ గనునె?

తే॥ గీ॥ ఎన్నియో యత్నములను గా♦వించియేని
మంచివానిగ దుష్టుని ♦ మార్పలేరు
ఎంతయును బున్గుతోడ మ♦ర్దింత్రుగాక
యుల్లిగడ్డ సువాసన ♦ నొందఁగలదె?

తే॥ గీ॥ ఎంచఁగా మహాత్ముల నెది♦రించు దుష్టు
లెల్లఁ దమదోషముననె న♦శింపఁగలరు
అగ్నిపై మోహరించిన ♦ యందువలన
మంటలోఁ బడి మిడుతలు ♦ మ్రగ్గకున్నె!

ఆ॥ వె॥ నీతివాక్కు లెన్ని ♦ నేర్పిన దుష్టుండు
మంచితన మొకింతఁ ♦ గాంచఁబోఁడు
ఎన్నిగతుల శ్రమల♦నేని సహించియుఁ
జక్కఁజేయఁగలరె ♦ కుక్కతోఁక.

ఆ॥ వె॥ జనుఁ డొకండు దుష్టుఁ ♦ డని విన్నమాత్రాన
నెల్ల రతని గంట♦గించుచుంద్రు
అరయఁ గ్రంటఁబడిన♦యంతఁ దేలును జంపఁ
దలఁచుచుంట నైజ♦ధర్మమొకద!

ఉపకారము

తే॥ గీ॥ పరులప్రాణంబు రక్షింపఁ ♦ బాటుపడెడు
వాఁడు కరుణామయుండని ♦ వాసికెక్క
పావురంబును బ్రతికింపఁ ♦ బ్రతినఁబూని
మేనిమాంసంబు శిబి యిచ్చె ♦ శ్యేనమునకు.

తే॥ గీ॥ ఇలను బండితు లెందఱు ♦ గలిగియున్నఁ
బరులమేలు గోరెడువార ♦ లరుదుసూవె
తీయనై రోగము నశింపఁ ♦ జేయునట్టి
యౌషధం బది దుర్లభ ♦ మగును గాదె!

తే॥ గీ॥ ఎట్టిసంకటమేని బ్రాప్తించుఁగాక
మానరు పరోపకారంబు ♦ మాన్యజనులు
పదములకు బంధనంబు సం♦ప్రాప్తమైనఁ
బాలొసంగవె యావులు ♦ బ్రజలకెల్ల?

తే॥ గీ॥ అరయఁగఁ బరోపకారి యై♦నట్టివాఁడు
తనదు లాభం బొకింతయుఁ ♦ దలఁపఁబోఁడు
చంద్రుఁ డిలకెల్లఁ గాంతి నొ♦సంగుఁగాక
తనకళంకంబుఁ దీర్చుకోఁ ♦ దలఁచు నొక్కొ!

తే॥ గీ॥ అమితమైన కష్టంబుఁ దా ♦ మనుభవించి
పరులకు సుఖంబు గల్గింతురు ♦ భవ్యమతులు
చెఱకుకఱ్ఱలు యంత్రానఁ ♦ జిక్కి నలిగి
మధురరసము నొసంగవే ♦ మానవులకు?

తే॥ గీ॥ ఉర్విపై నెందఱెందఱో ♦ యుందురుగాక
పరహితుం డొక్కఁడే కీర్తిఁ ♦ బడయఁగలఁడు
వేలకొలఁదిగ సర్పముల్ ♦ వెలయుఁగాక
భూమిని భరించు శేషుఁడే ♦ పొందు యశము.

ఆ॥ వె॥ సంకటములఁ బొందు ♦ సమయమందును సాధు
జనులు పరహితంబు ♦ సలుపుచుందురు •
అరయ రాహువక్త్ర♦మం దుండి సూర్యుండు
కమలములకుఁ దా వి♦కాస మిడఁడె?

ఆ॥ వె॥ అధమమైన చోటు♦నందుఁ బుట్టియు సాధు
జనులు లోకహితము ♦ సలుపుచుందు
తలఁచిచూడ నౌష♦ధులు కానలోఁ బుట్టి
యెల్లరోగముల హ♦రింప కున్నె?

అపకారము

ఆ॥ వె॥ పరులఁ జెఱుప నెవఁడు ♦ భావమందుఁ దలంచు
నట్టివాఁడు చెడును ♦ దుష్టతుదకు
శైశవమునఁ గృష్ణుఁ ♦ జంపఁ బూతన వచ్చి
యతనివలన మరణ ♦ మందలేదె?

ఆ॥ వె॥ అహిత మాచరించు ♦ నట్టివాఁ దనవార
లైనఁ బరమశత్రు ♦ లగుట నిజము
తనదు దేహమందు ♦ జనియించినను గూడ
వ్యాధి తనకు శత్రు ♦ వగును గాదె?

అదృష్టము

ఆ॥ వె॥ ఎల్లరకు నదృష్ట♦మే ఫలియించును
గాదు పౌరుషంబు ♦ గాదు విద్య
రాయి దేవుఁ డగుచు ♦ రాజిల్లు నం దేమి
విద్య పౌరుషంబు ♦ వెలయుచుండె?

ఆ॥ వె॥ దైవబల మొకింత ♦ తన కున్న దుర్బలుం
డేని శత్రువుల జ♦యింపఁగలఁడు
ఎంచఁగా శరీర♦మే లేని మన్మథుం
డెల్లలోకముల జ♦యించుఁగాదె?

తే॥ గీ॥ యుక్తు లెన్నేనియును నేర్చి ♦ యుండుఁగాక
భాగ్య మది లేక సంపదల్ ♦ వడయు టరుదు
మిగుల జిత్తులమారియై ♦ నెగడుఁగాక
నక్కకు లభించునే మృగ♦నాథపదము.

తే॥ గీ॥ అరయఁగా రూపహీనుండె ♦ యగునుగాక
భాగ్య ముండిన సంపదల్ ♦ వడయఁగలఁడు
కర్ణములు జూడ మిగుల వ♦క్రంబు లయ్యుఁ
బొందవే రత్నమయ హేమ♦భూషణముల?

దురదృష్టము

ఆ॥ వె॥ గొప్పమేలు మదిని ♦ గోరంగ దురదృష్ట
గరిమవలనఁ గీడు ♦ కలుగుచుండు
ఆశతోడ రాహు ♦ వమృతంబునకుఁ బోవఁ
జక్రధరునివలనఁ ♦ జావుమూడె?

ఆ॥ వె॥ అందఱకును మిత్రుఁ ◆ డగువాఁడె దురదృష్ట
వంతునకు సతంబు ◆ వైరి యగును
ఉర్వికెల్ల గాంతి ◆ నొసఁగెడు సూర్యుండె
కుముదములకు హానిఁ ◆ గూర్చుఁగాదె?

ఆ॥ వె॥ ఎంతగొప్పవారి◆కేనియు దౌర్భాగ్య
వశతఁ గష్టగతులు ◆ వచ్చుచుండు
అల మహేశు శిరము◆నందు భూషణమయ్యుఁ
జందమామ క్షయము ◆ నొందవలసె.

ఆ॥ వె॥ ఎట్టిఘనుల నాశ్రి◆యించిన భాగ్యాను
సారముగ ఫలంబు ◆ సంభవించు
శివునికంఠమందుఁ ◆ జేరియు వాసుకి
గాలిఁ బీల్చి బ్రదుకు ◆ గడుపవలసె.

ఆ॥ వె॥ అధికశక్తివంతు ◆ లైనను దౌర్భాగ్య
మనుభవింపవలయు ◆ నది నిజంబు
పరమపురుషు డైన ◆ హరి సముద్రంబులోఁ
బవ్వళింపవలసెఁ ◆ బాముమీఁద.

ఆ॥ వె॥ ఇల నదృష్టహీను ◆ లెంత పావను లైనఁ
దలఁపఁ జెడుఫలంబె ◆ కలుగుచుండు
అమితనిర్మలంబు ◆ లైనను నేత్రంబు
లెపుడుఁ గాటుకనె ధ◆రింపవలసె.

తే॥ గీ॥ ఇలను నిర్భాగ్యునకు ధనం ♦ బిడినకొలఁది
యతనిచేటునకే హేతు ♦ వగుట నిజము
ఎప్పుడును వాన మిగుల వ♦ర్షించుకొలఁది
వాడిపోవునుగాదె జి♦ల్లేడుమొక్క !

తే॥ గీ॥ భవ్యగుణ ముండుఁగాక దౌ♦ర్భాగ్యునందు
సరసుఁడు తలంపఁ డాతని♦సరసఁ జేర
మంచివాసనతో విజృం♦భించుఁ గాక
చంపకముచెంత కేగునే ♦ షట్పదంబు?

ఆ॥ వె॥ ఇల నదృష్టహీను ♦ లెంత కష్టించిన
ఫలము స్వల్ప మగుచుఁ ♦ బరగుచుండు
కడుఁ దపించి యేడ్చి ♦ కన్నీటిమాత్రముఁ
జలముఁ బొందఁగలదె ♦ చాతకంబు?

ఆ॥ వె॥ ధాతవ్రాఁత సుంత ♦ దాటి వర్తింపంగ
శక్తికలదె యెట్టి♦జాణకైన?
అఖిలలోకనేత్రు♦లై వెల్గు నాసూర్య
చంద్రు లెపుడు నస్త♦మొందవలసె.

ఆ॥ వె॥ అరయ విధివిధాన ♦ మనునది నరులకే
గాదు సురలకేని ♦ కలిగియుండు
అలఁ గుబేరుతోడఁ ♦ జెలిమిగల్గినఁగూడఁ
జర్మముల ధరించు ♦ శంకరుండు.

సుభాషితరత్నాకరము.

గుణము

ఆ॥ వె॥ ఎంత ద్రవ్యవంతుఁ ♦ డేనియు సద్గుణం
బెనయకున్న గొప్ప♦తనము సున్న
కాంచనంబు నిండు♦గా నున్న మేరువు
పర్వతాధిరాజ♦పదముఁ గనునె?

తే॥ గీ॥ ఎంత ధన ముండినను గుణ♦హీనుఁడైన
వానిఁ జేరరు సజ్జను ♦ లైనవారు
వెండికొండయు బంగారు♦కొండ యుండ
జందనపుఁజెట్టు మలయాద్రి♦సరసఁ జేరె.

తే॥ గీ॥ అధికసౌందర్యవంతుఁడే ♦ యగునుగాక
గుణము లేకున్న గౌరవం ♦ బెనయఁబోఁడు
తావి లేనట్టి మోదుగ♦పూవునందు
నెంతచక్కదనం బున్న ♦ నేమి ఫలము?

తే॥ గీ॥ గుణములే యెల్లెడలఁ బూజఁ ♦ గొనునుగాని
తండ్రి యన వంశ మన నిర♦ర్థకము సుమ్ము
వాసుదేవున కొనరింతురు ♦ వందనములు
తండ్రియైనట్టి వసుదేవుఁ ♦ దలఁతురొక్కొ?

ఆ॥ వె॥ బహుగుణాఢ్యునందుఁ ♦ బరికింప నొకదోష
ముండుఁగాక తలఁప ♦ రొక్కరేని
చందమామలోని ♦ కందు భావింతురే
గుణము లందె ప్రీతిఁ ♦ గొందురుగాక!

తే॥ గీ॥ గుణమునకు గౌరవంబు చే•కూరుఁగాని
యున్నతాసనమునఁ జేరి•యున్న రాదు
కోటకొమ్మలపై నెక్కి • కూరుచున్న
మాత్రమునఁ గాకియును గరు•త్మంతుఁ డగునె?

తే॥ గీ॥ వసుగుణమును దెలియని•వారు దాని
నపహసించుటలో నేమి • యబ్బురంబు
వాసిగల ముత్యములఁ గాలఁ • ద్రోసి బోయ
వెలఁది ధరియింపదే గురి•వెందగింజ?

తే॥ గీ॥ గుణముగలవాఁడె గుణముఁ జే•కొనఁగఁజాలు
నిర్గుణుం డేమియు గ్రహింప • నేరకుండు
కోయిల వసంతగుణముఁ గ•న్గొనును గాక
కాకి రవ్వంతయు నెఱుంగఁ • గలుగునొక్కొ!

తే॥ గీ॥ గుణముగలవాఁడుగూడ స•జ్జనులచేతఁ
జెప్పఁబడకున్న సుంతయు • మెప్పుఁగనఁడు
సూర్యకిరణంబు లిసుమంత • సోఁకకున్నఁ
గాంతిసేకూరునే సూర్య•కాంతమణికి!

తే॥ గీ॥ ఒకగుణం బున్న నదియ వే•ఱొకగుణంబుఁ
గోరుచుండును విఖ్యాతిఁ • గొనఁ దలంచి
సహజముగ రమ్యమై యొప్పు • చక్కఁదనము
తరుణభావంబుచే మనో•హరముగాదె?

దోషము

ఆ॥ వె॥ పుడమి జన్మతోడఁ • బుట్టిన దోషంబు
తొలఁగ దే యుపాయ•ములనుగూడ
మంచితేనెలోన • ముంచి యుండినఁగూడ
వేపచెక్క చేదు • విడుగు నొక్కొ!

తే॥ గీ॥ ఎంచి గుణదోషముల నిశ్చ•యింపకుండ
నేపనియుఁ దీవ్రముగ నాచ•రింపరాదు
బలమదంబున నెవఁడేని • పామునోటఁ
జేయిఁబెట్టిన యెడల న•శింప కున్నె ?

భాషణము

తే॥ గీ॥ సభలయందుఁ బ్రసంగంబు • సలుపకున్నఁ
బండితునకును గౌరవం • బుండఁబోదు
కోకిలంబేని గొంతెత్తి • కూయకున్నఁ
బ్రజల మెప్పును సుంతైనఁ • బడయఁగలదె ?

ఆ॥ వె॥ సర్వశాస్త్రములను • జదువునుగాక నో
ర్విప్పకున్నఁ గీర్తి • వెలయఁబోదు
గట నెంత మంచి • కంచుతోఁ జేసిన
ఘనతఁ గనునె నాల్క • గలుగకున్న ?

ఆ॥ వె॥ అతిమనోహరంబు • లగు మాట లాడిన
ఘనులుగూడ మిగుల • గౌరవింతుర్
చిలుకపలుకు మంచి • పలుకుల నాలించి
యవనిపతులు ముద్దు•లాడ రొక్కొ!